# నవతరం

సామాజిక, రాజకీయ తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 197 | పేజీలు - 4 వెల : 5/- | బుధవారం, జులై 15, 2026

ఎడిషన్ ఇన్ ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి



**PUBLIC NOTICE**

My Original SSC Passed Certificate has been lost. The particulars are as follows:Name: B. Sai KrishnaFather's Name: Late Basuru Varada RajuluIf anybody finds the above certificate, kindly return it to the undersigned or contact me at the number given below. I also request the concerned authorities to treat this publication as intimation of loss and kindly issue a Duplicate SSC Passed Certificate.Contact: +91 9603892158Sd/-B. Sai Krishna


### హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్

## ఏసీబీ సోదాలు ముగింపు




**హైదరాబాద్ :** చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసాలు, ఆఫీసులపై జరిగిన అవినీతి నిరోధక శాఖ సోదాలు ముగిశాయి. ఈ తనిఖీల్లో ఆయనకు సంబంధించి భారీ ఎత్తున ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులను అధికారులు కనుగొన్నారు. సోదాల వివరాలను ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ అధికారికంగా వెల్లడించారు. దొరికిన అక్రమ ఆస్తుల వివరాలు..లగ్జరీ ఫ్లాట్లు: ప్రముఖ నివాస సముదాయాలైన సుమధుర అక్రోపోలిస్‌లో ఒక 3 ఫ్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ఫ్లాట్‌తో పాటు, వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మూడు విలాసవంతమైన ఫ్లాట్లు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది.భారీ భవనాలు ప్లాట్లు: మసీద్ బండ ప్రాంతంలో నాలుగు అంతస్తుల 4 పెద్ద బిల్డింగ్, కొండాపూర్‌లో రెండు ప్లాట్లు, జడ్చర్ల పరిధిలో మరో 7 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు ఆధారాలు దొరికాయి.వ్యవసాయ భూములు: శంషాబాద్, షాబాద్ ప్రాంతాల్లో దాదాపు 4 ఎకరాల సాగు భూమి రవీందర్ పేరిట ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు.సీజ్ చేసిన వస్తువులు ౘ బ్యాంక్ లాకర్లు..బంగారం ౘ గ్యాడ్జెట్స్: సోదాల్లో అర కిలో (500 గ్రాములు) బంగారం, భారీగా వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను (గ్యాడ్జెట్స్) ఏసీబీ స్వాధీనం చేసుకుంది.బ్యాంక్ లాకర్లు: బచ్చు రవీందర్ పేరు మీద వేర్వేరు బ్యాంకుల్లో ఉన్న 4 లాకర్లను గుర్తించిన అధికారులు, వాటిని ఎవరూ ఓపెన్ చేయకుండా వెంటనే ఫ్రీజ్ (లాక్) చేశారు. విదేశీ మద్యం: ఆస్తులతో పాటు ఆయన ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లను (కూడా ఏసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### రీజినల్ రింగ్‌రోడ్డు, విమానాశ్రయాల

# అనుమతులపై చర్చ

- రీజినల్ రింగురోడ్డు పనులకు కేబినెట్ ఆమోదం తెలిపేలా చూడండి
- అభివృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకం
- మొదటి ప్రాధాన్యతగా తీసుకుని, పూర్తి చేయాలనేది మా లక్ష్యం
- కేంద్రమంత్రులతో సీఎం రేవంత్



**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీలో పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై పలువురు కేంద్ర కేబినెట్ మంత్రులను కలిశారు. ముందుగా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర ప్రాంత పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపేలా కృషి చేయాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ ప్రాంతానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని, పర్యావరణశాఖ అనుమతులు ఇచ్చేలా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని పలు పెండింగ్ ప్రాజెక్టులు, నేషనల్ హైవేలకు సంబంధించి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.అనంతరం కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల ఏర్పాటుపై చర్చించారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వ సహకారం వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిసి వినతులు అందించారు.అభివృద్ధికి ఎయిర్‌పోర్టులు కీలకం : కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో సమావేశం అయ్యానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు అనుమతులు కోరామన్న ఆయన దేశ ఆర్థిక వ్యవస్థలో 5 శాతం జీడీపీని తెలంగాణ సమకూరుస్తోందని తెలిపారు. అభివృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకమని, మొదటి ప్రాధాన్యతగా తీసుకుని, పూర్తి చేయాలనేది తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి మేలు చేసే పనులు పాడు చేయవద్దని కోరుతున్నట్లు చెప్పారు.దిల్లీ పర్యటనలో భాగంగా సీఎం కాంగ్రెస్ పెద్దలను సీఎం కలిసే అవకాశం ఉంది. తాజా రాజకీయ పరిణామాలు, పరిపాలన వ్యవహారాలను వివరిస్తారని సమాచారం. తెలంగాణ కేబినెట్?లో ఇంకో 2 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వాటిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

### పాలసీలు తీసుకురావడం సులభమే అమలే

## అత్యంత కీలకం



**అమరావతి, జులై 14:** 2019-2024 మధ్య ఏపీలో వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో ఆ ఐదేళ్లు విధ్వంసం జరిగిందన్నారు. (మంగళవారం) మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశంలో సీఎం మాట్లా డుతూ. గడిచిన రెండేళ్లు సమష్టిగా పనిచే శామని. సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలనకు అర్థం చెప్పామన్నా రు. ప్రభుత్వ ఆలో చనల్ని ప్రభుత్వ యంత్రాంగం సమర్ధ ంగా అమలు చేసిందని కొనియాడారు. ఆశించిన మార్పుల్ని కొంతవరకు సాధించగలిగామని.. మరిన్ని రంగాల్లో మెరుగుపడాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు.ప్రతి ప్రభుత్వ శాఖ ఎప్పటికప్పుడు తాము సాధించిన ఫలితాలను బేరీజు వేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించటంతో పాటు జీఎస్డీపీని విశ్లేషించుకుంటున్నామని చెప్పారు. 2047 వికసిత్ భారత్ బాటలోనే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశామన్నారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 57 కేబినెట్ సమావేశాలు నిర్వహించామన్నారు. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయిందన్నారు. కానీ ఆ పరిస్థితిని పునరుద్ధరించామని.. మళ్లీ ఏపీ మోస్ట్ ప్రిఫర్డ్ డెస్టినేషన్‌గా అవతరించిందని వెల్లడించారు. పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని.. తద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయన్నారు. వనరుల్ని సమర్థంగా వినియోగించుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న ఏపీని పారిశ్రామికంగానూ అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు, ఖనిజ వన రులు, కోస్తా జిల్లాల్లో ఆక్వా ఇలా వేర్వేరు రంగా ల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.

### నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు

## ఎంపిక చేసుకోవాలి



**హైదరాబాద్, జులై 14:** ఎల్‌నినో ప్రభావంపై తెలంగాణలోని రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచనలు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ఆయన నేరుగా మాట్లాడారు. తెలంగాణలో 30 నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించిందని తెలిపారు. వచ్చే మూడు నెలలూ వర్షాభావ పరిస్థితులే ఉండవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు.వరి, చెరకు వంటి అధిక నీటి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వారికి వివరించారు. జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు మంత్రి తుమ్మల వివరించారు. తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే వంగడాలు ఎంచుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. వ్యవసాయ, నీటి పారుదల, భూగర్భ జలాలు భారత వాతావరణ విభాగం సమన్వయంతో రైతులకు ఎప్పటికప్పు డు సూచనలు చేస్తామని చెప్పారు.జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. చిరు ధాన్యాల సాగు పెంచాలని హైదరాబాద్‌లోని ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సూచించిందని గుర్తు చేశారు.పేర్కొన్నారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

### రక్తం ప్యాకెట్లతో రాజకీయం

## అవసరం లేదు.



**హైదరాబాద్, జులై 14:** బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కృంగిపోయిందని తెలిపారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించా రు. ఊరూరా తిరిగి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్ఏ( తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు.ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయం లో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సింగరేణిని అప్పుల కుప్పగా మార్చారు!





**హైదరాబాద్ :**తెలంగాణలోని సింగరేణి కాలరీస్ సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కలిసి తీవ్రంగా దెబ్బతీశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీజేపీ నిర్వహించిన 'సింగరేణి భరోసా యాత్ర'లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులపై ఉన్న ఆదాయపు పన్ను (ఇన్‌కమ్ టాక్స్) భారాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సానుకూల చర్యలు తీసుకుంటుందని ఆయన ఒక పెద్ద హామీ ఇచ్చారు.జేబు సంస్థగా మార్చారు: గతంలో కేసీఆర్ తన ముఖ్యమంత్రి పదవిని వాడుకుని, సింగరేణిని తమ సొంత కుటుంబ జేబు సంస్థగా మార్చుకుని ఇష్టారాజ్యంగా వేల కోట్లు దోచుకున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ పాలన వల్ల సింగరేణి సంస్థ ఏకంగా 15 ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయిందన్నారు.నిధుల దారిమళ్లింపు: సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను, నిధులను బొగ్గు గనులు ఉన్న ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా.. కేసీఆర్ తన కుటుంబ సభ్యుల నియోజకవర్గాలకు దారిమళ్లించారని ఆరోపించారు.మార్పు లేని కాంగ్రెస్ పాలన: ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పాత దారిలో నడుస్తోందని.. సింగరేణి సంస్థ ఏమైనా వాళ్ల తాత జాగీరా? అన్నట్లుగా గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి హయాంలో అప్పులు: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జెన్‌కో నుంచి సింగరేణికి రూ.8,958 కోట్ల అప్పు (బకాయిలు) ఉంటే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ రెండున్నరేళ్లలోనే ఆ అప్పును ఏకంగా రూ.26,875 కోట్లకు పెంచేశారని కిషన్ రెడ్డి లెక్కలతో సహా విమర్శించారు.

### మెట్రో అనుమతుల్లో

## జాప్యం

- పెంచుతోంది అంచనా వ్యయం



**హైదరాబాద్ :**మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ స్వాధీనానికి కావాల్సిన రూ.13,600 కోట్ల రుణం, రెండో దశ విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీంతో అంచనా వ్యయం భారీగా పెరిగిపోతుంది. ఆలస్యం అవుతున్న కొద్దీ ఆ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని మెట్రో ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని హైదరాబాద్ వాసులు కోరుతున్నారు.

### బోనాలు శాంతియుతంగా

## నిర్వహించడమే లక్ష్యం



**హైదరాబాద్, జులై 14:** ఆషాఢ బోనాల ఉత్స వాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహిం చడమే లక్ష్యమని హైదరాబాద్ నగర్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మం గళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాఢ బోనాలపై ఆ శాఖ అధికారులతో నగర సీపీ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించా రు.జూలై 16 నుంచి ఆగస్టు13 వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారుల కు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహం కాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు.భక్తులకు సమా చారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు.

# కనీస వేతనాలు, కార్మిక హక్కుల సాధన కోసం జూలై 18 భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్
- సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సమావేశం ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో నిర్వహించారు





**హైదరాబాద్, నవతరం:** బాచుపల్లి మండలంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బాచుపల్లి మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 06 ప్రకారం కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని, కార్మికులపై యాజమాన్యాలు కొనసాగిస్తున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని కోరారు. అన్ని ట్రేడ్ యూనియన్లు కనీస వేతనాలతో కనీస వేతనాల జీవోను విడుదల చేసిందని ఆయన విమర్శించారు. అలాగే వి.డి.ఏ. (ఎణూ) మార్చి--2001 సిరీస్‌ను ఆధారంగా తీసుకొని పాయింట్ రేటును అతి తక్కువగా నిర్ణయించడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే కనీస వేతనాలను శాస్త్రీయ పద్ధతిలో సవరించి, చట్టబద్ధమైన వేతనాన్ని రూపాయలు 26,000 గా నిర్ణయించాలని డిమాండ్ చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ విధానాన్ని అనుసరించకుండా అతి తక్కువ సీనియర్ నాయకులు బి.వెంకట రామయ్య, సిఐటియు బాచుపల్లి మండల కమిటీ సభ్యులు నాగభూషణ్, పెంటయ్య, ఎల్లమ్మ, స్వామి, భాస్కర్, వెంకట్ స్వామి, నాగరాజు, ఏడుకొండలు, డేవిడ్, పవన్, సతీష్, శ్రీను, మదిలేటి, చెన్నయ్య, మనీ, బుజ్జమ్మ, నాగశేషు, తిరుపతయ్య, శీను, అంజి, లక్ష్మీ, కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్మిక హక్కులను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూలై 18న జరిగే భారీ బహిరంగ సభకు పారిశ్రామిక కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు

# ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలి



**కూకట్ పల్లి, నవతరం :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో కూకట్పల్లి ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ రద్దు కుట్ర విరమించుకోవలని, పాత విధానం ద్వారా యథాతథంగా కొనసాగించలని, ప్రభుత్వం కాలేజీలకు చెల్లించాల్సిన ?8,000 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్మెంట్ చాలా కీలకం. బకాయిలు పెండింగ్ వల్ల చాలా కాలేజీలు సీట్లు ఇవ్వడం ఆపేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి. బ్రహ్మేంద్ర - తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాఖ అధ్యక్షులు తెల్ల హరికృష్ణ - తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు
గుజ్జ సత్యం, నీలగోపాల్, మల్లేష్ యాదవ్, రామ్మూర్తి గౌడ్, పృధ్వి గౌడ్, నిఖిల్, గోపాల్, సిహెచ్ ప్రకాష్ ఉద్యమ గాయకులు రామలింగం బృందం పాల్గొన్నారు.

# నేడు ఉప ముఖ్యమంత్రి, మంత్రుల జిల్లా పర్యటన

**-ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్**





**భద్రాద్రి, నవతరం :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాలోని సీతమ్మసాగర్, సీతారామ ఎత్తిపోతల (లిఫ్ట్ ఇరిగేషన్) ప్రాజెక్టులను పరిశీలించడంతో పాటు నిర్వహించనున్న సమీక్ష సమావేశం నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటన సందర్భ ంగా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరులో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అవసరమైన భద్రతా ప్రమాణాలు, బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగ్, రాకపోకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అమ్మగారిపల్లి వద్ద నిర్వహించనున్న సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. సమావేశ వేదిక, అధికారుల, ప్రజాప్రతినిధుల కూర్చునే ఏర్పాట్లు, మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు సంబంధిత అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి తమకు అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన, సమీక్ష సమావేశం విజయవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అశ్వాపురం తహసీల్దార్ సూర్యప్రకాష్, నీటిపారుదల శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవతరం :** భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఏఐజీ హాస్పిటల్ లో హిమాన్షును పరామర్శించిన అనంతరం తిరుగు పయనం అవుతున్న సందర్భంలో చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను ప్రత్యేకంగా కలిశారు. చిర్రా రవీందర్ యాదవ్ ను చూసిన కేసీఆర్ బాగున్నావా అంటూ పలకరించారు. చిర్రా రవీందర్ యాదవ్ భుజం తట్టి కేసీఆర్ ప్రోత్సాహాన్ని అందించారు. యువకుడివి, మరింత దూసుకువెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. సరదాగా కొద్ది సేపు కేసీఆర్ ముచ్చటించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన సంక్షేమాన్ని ఎవరూ చెరపలేరని, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ సాధిస్తామన్నరు. కేసీఆర్ ను ప్రజలు మరోసారి సీఎంగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తమ అధినేత కేసీఆర్ ను సీఎంగా గెలిపించుకుంటామన్నారు. అంతేకాదు, శేరిలింగంపల్లిలో గులాబీ జెండా రెపరెపలాడబోతుందని, పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తున్నామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బంపర్ మెజార్టీని సాధిస్తామని వెల్లడించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు 12 పతకాలు

**- జోన్--Xం పోలీస్ డ్యూటీ మీట్--2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు 12 పతకాలు**




**భద్రాద్రి, నవతరం :** జోన్--×ం పోలీస్ డ్యూటీ మీట్--2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది 3 స్వర్ణ, 7 రజత, 2 కాంస్య పతకాలతో మొత్తం 12 పతకాలు సాధించి జిల్లా ప్రతిష్ఠను చాటారు. కొత్తగూడెం--× టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్ విభాగాల్లో 2 స్వర్ణ పతకాలు, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతకం, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కే నాగుల్‌మీరా నార్కోటిక్ డాగ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు రెడ్డి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో, ఇల్లందు ఎస్ఐ కె. ఉమా దర్యాప్తు ఆధారిత ఫోటోగ్రఫీ విభాగంలో, ఐటీ కోర్ పీసీ కె. నరేష్ ప్రోగ్రామింగ్ సామర్థ్య విభాగంలో, చెర్ల పీసీ ఎస్. అయ్యప్ప పోలీస్ ఫోటోగ్రఫీ విభాగంలో, ఏఆర్ పీసీ కె. మహేష్ ట్రాకర్ డాగ్ విభాగంలో రజత పతకాలు సాధించారు. బూర్గంపాడు డబ్ల్యూపీసీ బి. పావని పోలీస్ అబ్జర్వేషన్ విభాగంలో రజత పతకం, పోలీస్ పోర్ట్రెయిట్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పతక విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో పోలీస్ డ్యూటీ మీ ట్ లలో ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి జిల్లా పోలీ సు శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# లిఫ్ట్ మిల్లర్స్ బంద్‌కు పిలుపు

**- జూలై 20న హనుమకొండ--వరంగల్‌లో బంద్ నిర్వహణ**




**హనుమకొండ,** ఓరుగల్లు లిఫ్ట్ మిల్లర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ (సోమవారం) హనుమకొండ--వరంగల్ ప్రాంతాల్లో లిఫ్ట్ మిల్లర్స్ బంద్ నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రకటించింది. ఈ బంద్‌ను విజయవంతం చేయాలని యూనియన్ సభ్యులకు పిలుపునిచ్చింది. అన్ని లిఫ్ట్ మిల్లర్లు బంద్‌లో పాల్గొని సహకరించాలని కోరింది. బంద్‌కు సహకరించని వారిపై రూ. 50,000 జరిమానా విధించనున్నట్లు ప్రకటనలో పేర్కొంది. బంద్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, కారణాలు మరియు తదుపరి కార్యాచరణను యూనియన్ ప్రతినిధులు త్వరలో వెల్లడించనున్నట్లు తెలిపారు.

# పేదలకు 11 లక్షల ఇళ్లు - రైల్వే లైన్లు - కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులివే

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నాయని అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులకు ప్రభుత్వం వివరించింది. వాటిలోని ముఖ్యమైన ప్రాజెక్టులు, అంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు కింద 222.27 ఎకరాలను భారత డిఫెన్స్ మంత్రిత్వ శాఖ తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేయాల్సి ఉంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఏఐబీపీ కింద పరిగణించి కేంద్ర ప్రభుత్వం నిధులు విడదల చేయాలి. సికింద్రాబాద్ ప్యారడైజ్ కూడలి నుంచి రాజీవ్ రహదారిపై శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు, మరోమార్గంలో 44వ నంబరు జాతీయ రహదారిపై డెయిరీఫాం రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని రక్షణ శాఖ భూముల్లో చేపట్టడానికి పర్మిషన్లు ఇవ్వాలి. హకీంపేట వద్ద అండర్ గ్రౌండ్? టన్నెల్ నిర్మాణానికి సివిల్ ఏవియేషన్ భూముల సేకరణకు అనుమతి రావాలి. మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టడానికి నిధులు రావాల్సిన అవసరం ఉంది. పీఎం ఆవాస్ యోజన కింద తెలంగాణలో 11 లక్షల పేదల ఇళ్లకు అనుమతి రావాలి. మొత్తం 16 జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ(జేఎన్?వీ) మంజూరు చేయాల్సి ఉంది. ఆదిలాబాద్‌లో ఎయిర్?పోర్ట్?కు 400 ఎకరాలను సేకరించి రాష్ట్రం ఇవ్వనుంది. మిగిలిన భూసేకరణ వ్యయాన్ని భరించేందుకు రక్షణశాఖ ఒప్పుకుంటే సిరిపోతుంది. ఆయిల్‌పాం గెలలకు టన్నుకు కనీస కొనుగోలు ధరను రూ.25 వేలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలి. రీజినల్? పరిశోధనా కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయాలి. నాసిరకం విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా నిబంధనను విత్తన బిల్లులో తప్పకుండా చేర్చాలి. డీఏపీ, యూరియాను తెలంగాణకు ఇవ్వాల్సిన వాటాను సకాలంలో కేటాయించాలి. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుంచి నెలకు సరిపోయే యూరియాను తెలం గాణకే కేటాయిస్తే అదనపు రవాణా వ్యయం భారీగా తగ్గుతుంది. బోధన్- లాతూర్ (మహారాష్ట్ర), కల్వకుర్తి-మాచర్ల, పటాన్‌చెరు-ఆదిలాబాద్ కొత్త రైలు మార్గాలకు అనుమతి ఇవ్వాలి. కాచిగూడ-జగ్గయ్యపేట రైలుమార్గ నిర్మాణంపై సమగ్ర ప్రాజెక్టు రిపోర్టును దక్షిణ మధ్య రైల్వే అధికారులు నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టు వరకు 12 లేన్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకి పర్మిషన్లు రావాల్సి ఉంది. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం : తెలంగాణ ప్రయోజనాల సాధనే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్రానికి చెందిన ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రాజెక్టులు, మౌలిక వసతుల కు అవసరమైన అనుమతులు సాధించాలని, అందుకోసం ప్రధాని, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అవసరమైన సమాచారం అందించేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఎలాంటి భేషజాలు లేకుండా, కేవలం రాష్ట్ర ప్రయోజనాలే ఏకైక లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎంపీలకు స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా : ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ ఎంపీలతో పాటు బీజేపీ ఎంపీలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ సమావేశంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుదామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

## '28 మంది శాసనసభ్యులం కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర కూర్చుంటం.




హైదరాబాద్ :గోదావరి నీళ్లను వెంటనే లిఫ్ట్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ రైతుల పక్షాన మేం డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఒక రైతే ముఖ్యమంత్రి అయితే ఏవిధంగా ఉంటదనేది చెప్పేందుకు . తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ మన దేశంలోనే కాదు.. ప్రపం చంలోనే అతిపెద్దదైన, అద్భుతమైన ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంను కట్టారని అన్నారు. ఎందుకంటే కేసీఆర్ రైతు బిడ్డ, వ్యవసాయం గురించి తెలుసు కాబట్టి రైతు ఆవేదన తెలుసు కాబట్టి.. ఇవాళ కేసీఆర్ దుక్కి దున్ని సాలు వేస్తరు కాబట్టే కాళేశ్వరం నీళ్లనేవి ఎంత ముఖ్యమో కేసీఆర్‌కు తెలుసు. సీఎం రేవంత్ రెడ్డి భూదందాలు చేస్తూ భూములు కొని అమ్ముతడు కాబట్టి మీకు ఆ రైతుల విలువ అర్థమవుతలేదన్నారు. నేను మా బీఆర్ఎస్ పార్టీ పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాలు విసురుతున్నా. మా పార్టీలో ఆ దొంగలు పోయింది కాక 28 మంది శాసన సభ్యులం ఉన్నం. మీరు కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర నీళు లిఫ్ట్ చేయండి.. ఏ ఒక్క ఇంచ్ అయినా అన్నారం కానీ, సుందిళ్ల బ్యారేజీలకు కానీ సమస్య వస్తే మేము 28 మంది రాజీనామా చేసి మళ్లీ పోటీ కూడా మేం చేయం. మీ ఇద్దరికీ ఈ సవాల్ ఒప్పుకోవడానికి దమ్ముందా..? అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. మేం 28 మంది శాసనసభ్యులం వచ్చి కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర కూర్చుంటం. కొంతమంది అన్నారం, కొంతమంది సుందిళ్ల బ్యారేజీ దగ్గరు కూర్చుంటం. రండి చూద్దాం. మీరు కేవలం రైతులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో ఉన్నారని మండిపడ్డారు.

## ఆదాయానికి మించి అక్రమాస్తులు.. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ ఇంట్లో ఏసీబీ రైడ్స్


హైదరాబాద్, జులై 14: నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం రేగింది. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బచ్చు రవీందర్ ఇల్లు, కార్యాల యాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిం చారు. (మంగళవారం) ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. బచ్చు రవీందర్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిన నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్టు చీఫ్ ఇంజినీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలకు దిగారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రవీందర్ నివాసంలో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆస్తుల పత్రాలతోపాటు, వివిధ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను అధికారులు గుర్తించారు. రవీందర్ నివాసంలో బ్యాంకు లాకర్లను గుర్తించినట్లు సమాచారం. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## 3 వారాల్లో వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన




ఆదిలాబాద్:తెలంగాణలో విమానయాన రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు వేగవంతం చేసింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని కలిసి వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి.. భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాంతీయ విమాన అనుసంధానాన్ని పెంచడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఈ 2 విమానాశ్రయాలు కీలకంగా మారనున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణలో తెలంగాణ సర్కార్ చొరవ చూపిందని తెలిపారు. మరో 3 వారాల్లో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టును పూర్తి చేసి ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని.. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని చెప్పారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు విషయానికి వస్తే.. అక్కడ రక్షణ శాఖకు చెందిన భూముల అంశం పరిష్కారమైన వెంటనే భూసేకరణ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. తెలంగాణలో మరిన్ని ఎయిర్‌పోర్టులు నిర్మించాల్సిన అవసరం ఉందని.. ప్రాంతీయ కనెక్టివిటీ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా కేవలం 2.5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ.. జీడీపీలో దాదాపు 5 శాతం వాటా కలిగి ఉండటం తెలంగాణ ఆర్థిక బలాన్ని సూచిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే తెలంగాణలో ప్రపంచ స్థాయి విమానాశ్రయాల నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. ఇక వరంగల్ ఎయిర్‌పోర్టు రూపకల్పనలో కాకతీయుల వైభవం, సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టులను నిర్మించడం ద్వారా పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని సీఎం వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రెండు నియోజకవర్గాల్లో ఓటు హక్కు.. ఏడాది జైలుశిక్ష పడే అవకాశం ఉందా?




హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి సంబంధించి ఓ వివాదాస్పదమైన విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో అత్యున్నత బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పటికీ.. ఆయన పేరు రెండు వేర్వేరు పార్లమెంటరీ పరిధుల్లోని రెండు వేర్వేరు అసెంబ్లీ నియో జకవర్గాల ఓటర్ల జాబితాలో నమోదై ఉన్నట్లు అధికారిక ఓటరు నమోదు డేటా ద్వారా స్పష్టమవుతోంది. 1950 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఏ పౌరుడూ కూడా ఒకటి కంటే ఎక్కువ నియోజక వర్గాల ఓటర్ల జాబితా లో ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదనే నిబంధన ఉండటంతో ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఒకే ఎపిక్ నంబర్.. రెండు వేర్వేరు అడ్రస్‌లు! ప్రస్తుత ఓటర్ల జాబితా రికార్డుల ప్రకారం.. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం పరిధిలోకి వచ్చే కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి ఓటరుగా నమోదై ఉన్నారు. అదే సమయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలోని అచ్చంపేట అసెంబ్లీ నియోజక వర్గం ఓటర్ల జాబితాలో కూడా ఆయన పేరు స్పష్టంగా కనిపి స్తోంది. ఈ రెండు చోట్లా ఉన్న ఓటరు నమోదు పత్రాలలో ఆశ్చర్యకరంగా ఒకే ఒక ఎలక్షన్ ఐడీ కార్డ్ నంబర్ (టీఈఎస్0274035) ఉండటం గమనార్హం. అచ్చంపేట పరిధిలోని వాంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాస గృహ నంబర్ 3-48 అడ్రస్‌తో ఒక ఓటు ఉంటే.. కొడంగల్ పరిధిలో హౌస్ నంబర్ 1-209 అడ్రస్‌తో రెండో ఓటు నమోదై ఉంది. పేరు స్పెల్లింగ్‌లోనూ తప్పులు.. సరిదిద్దుకునే అవకాశంఈ డబుల్ ఎంట్రీ రికార్డులలో ముఖ్యమంత్రి పేరు స్పెల్లింగ్‌లో కూడా తప్పులు దొర్లాయి. ఆయన పేరు అసలు స్పెల్లింగ్ "" (రేవంత్) కాగా.. రెండు నియోజకవర్గాల ఓటర్ల జాబితాలోనూ నరసింహా రెడ్డి కుమారుడైన (అనుముల రేవంత్ రెడ్డి) అని నమోదై ఉంది. అయితే ఈ స్పెల్లింగ్ తప్పులను సరిదిద్దు కోవడానికి నిబంధనల ప్రకారం సంబంధిత ఓటర్ రిజిస్ట్రేషన్ అధికారికి ఫామ్-8 సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఈ డబుల్ ఓటు నమోదును తొలగించుకోవడానికి.. తాము సాధారణంగా నివసించని నియోజకవర్గ పరిధిలోని అధికారికి స్వచ్ఛందంగా ఫామ్-7 సమర్పించి, ఒక ఓటును రద్దు చేయాలని కోరే అవకాశం ఉంది. అంబటి రాంబాబు: ఉపా చట్టం కాదది.. చట్నీ లేని ఉప్మా చట్టం.. లేదా ఫలావ్ చట్టమా? ప్రకాష్ రాజ్ అరెస్ట్ వారెంట్ ఉదంతం గుర్తుచేస్తూ..దేశంలో బహుళ ఓట్ల నమోదు అంశంపై చట్టం చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. రెండు చోట్ల ఒకే వ్యక్తికి ఓటు ఉంటే ఏడాది జైలు శిక్ష తప్పదని ఇటీవలే ఈసీ ప్రకటించింది. గత కొన్ని రోజుల క్రితమే ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు వంటి బహుళ రాష్ట్రాల్లో ఓటరుగా నమోదయ్యారనే ఆరోపణలపై బెంగళూరు కోర్టు నాన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన బెయిల్ పొంది చట్టపరమైన విచారణను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటరు నమోదు డేటాలోనూ ఇలాంటి డబుల్ ఎంట్రీలు బయటపడటంతో.. ఆయనకు కూడా ఏడిది కాలం జైలుశిక్ష పడే అవకాశం ఏమైనా ఉందా అంటూ నెటిజెన్లు ఆరా తీస్తున్నారు.

## అన్నారం బ్యారేజ్ కూలిపోతే బీఆర్ఎస్‌దే బాధ్యత.. ఇప్పటికైనా రైతులకు నీళ్లివ్వండి :




హైదరాబాద్ : ఉత్తర తెలంగాణలో పంటలు ఎండిపోతున్నాయి, తాగునీరుకు ఇబ్బంది అవుతుంది. కరీంనగర్ ఏం తప్పు చేసింది, మంత్రుల బృందం కరీంనగర్ ఎందుకు రావడం లేదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. మమ్మల్ని ఎన్నుకున్న ప్రజల బాధలు చూడలేకనే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేయా ల్సి వచ్చిందన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమా వేశంలో మాట్లాడారు. పంటల కు నీళ్లవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రుల బృందం కరీంనగర్ వస్తే మా బాధలు అర్థమవుతాయన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పై నాకు పూర్తి అవగాహన ఉంది. మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర రోజు 9 టీఎంసీల నీళ్లు పోతున్నాయి. కన్నేపల్లి పంపులు ఆన్ చేసి అన్నారం బ్యారేజ్‌లో నీళ్లు ఎత్తిపోయవచ్చని సూచించారు. మిడ్ మానేర్ పరిధిలో పంటలు ఎండిపోతున్నాయి. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోతుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రాంగ్ సలహా ఇస్తున్నారు. అన్నారం బ్యారేజ్ కూలిపోతే బీఆర్ఎస్ బాధ్యత వహిస్తుంది. దయచేసి భేషజా లకు పోకుండా కన్నేపల్లి పంపులు ఆన్ చెయ్యండి. కన్నేపల్లి దగ్గర నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని సూచించారు

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు.



హైదరాబాద్ :కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు అని సొంత ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోక్సో కేసులో అరెస్ట్ అం యిన నిందితుడు రాజ్ కుమార్ బెయిల్‌పై విడు దల కావడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. రాజ్ కుమార్ దగ్గర లంచం తీసుకుని పోలీసులు విడుదలకు సహకరి ంచారన్న విషయం తెలిసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. పోలీసులు చేసిన తప్పుతో నిం దితుడు ఆరుగురి ప్రాణాలను కడతేర్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రాధాన్య మిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పాలనలో ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధా కరమన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను సీరి యస్‌గా తీసుకుని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి, మహిళల శాంతి, భద్ర తలను కాపాడాలని విజయశాంతి కోరారు. పార్టీకే చెందిన ఓ మహిళా నాయకులురాలు రాష్ట్రంలోని మహిళల పరిస్థితిపై ఆందోళన చేయడం సంచలనంగా మారింది.

## రేవంత్ రెడ్డి సర్కారుకు కళ్లు లేవా. బండి సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్ చెరువు పరిధిలోనే ఉన్నప్పటికీ ఒవైసీ కాలేజీ చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా మాట్లాడుతోందని, ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం.. అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణల కూల్చివేతలపై ఎందుకు లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా..? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా..? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవు తున్నాయన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఈ ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని డిమాండ్ చేశారు.

# డొనేషన్ స్కీంలో మార్పులు.. సామాన్య



**తిరుమల, జులై 14:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలకమండలి సమావేశం ముగిసింది. మంగళవారం) టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అజెండాలోని 72 అంశాలను చర్చించినట్లు టీటీడీ చైర్మన్ తెలిపారు. నిత్య హారతులపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేశారని.. తిరుమల్లోని నిబంధనలపై లేఖ ద్వారా ఆయనకు తెలియజేయనున్నట్లు చెప్పారు. రూ.6.31 కోట్లతో తిరుమలోని ఏటీసీ వద్ద ఎస్ఎస్డీ టోకెన్స్ భక్తుల కోసం శాశ్వత క్యూ లైన్లను నిర్మిస్తామన్నారు. కుమారధార, పసుపు ధార వద్ద రూ.2.77 కోట్లతో బ్రిడ్జి నిర్మాణంతో పాటు, గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి కోసం జీఎన్సీ వద్ద 800 కిలో వాట్స్ విండ్ మిల్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.ఎస్వీ మ్యూజియంలో 12 ఏళ్లు పైబడిన వారికి రూ.50 టికెట్ ధరను నిర్ణయించామని, మ్యూజియం నిర్వహణను టాటా కంపెనీకి ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపుతామని టీటీడీ చైర్మన్ చెప్పారు. కాకుల మానుకొండ వద్ద ఉన్న వేల టన్నుల వేస్ట్‌ను తరలించేందుకు రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రత దృష్ట్యా టీటీడీ ఆలయాల్లో రూ.2.35 కోట్లతో ఫైర్ సేఫ్టీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఏటీసీ, టీబీసీ వద్ద 12 పాత భవనాలు తొలగించి దాతల సహకారంతో నూతన భవనాలు నిర్మిస్తామన్నారు. 2027 డైరీ, క్యాలెండర్ ప్రింటింగ్ టెండర్లను అతి తక్కువ ధరకే ఇచ్చేలా ఆమోదం తెలిపామన్నారు. రూ.2.91 కోట్లతో అక్టోపస్ బేస్ క్యాంపు వద్ద ఎఫ్ఎంఎస్ పనుల నిర్వహణకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేయాలని పాలకమండలి సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు.ఒంటిమిట్టలో బంగారు కవచం తయారీకి కేజీ బంగారు ఇచ్చేందుకు సమావేశంలో ఆమోదం తెలిపామని టీటీడీ చైర్మన్ అన్నారు.

# ఏపీలో పారిశ్రామిక విప్లవం – 8 కొత్త ప్రైవేట్ పార్కులకు కూటమి సర్కార్ గ్రీన్ సిగ్నల్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విప్లవానికి కూటమి ప్రభుత్వం సరికొత్త ప్రైవేట్ పారి శ్రామిక పార్కుల విధానంతో సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో ప్రైవేటు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త పాలసీ ద్వారా 4 వేల 196 ఎకరాల భూమి అందుబాటులోకి రానుండగా మౌలిక వసతుల కోసం రూ.1,720 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. లక్షల మందికి ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రత్యేక దృష్టి సారించి ఈ పార్కులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త అడుగులు వేస్తోంది. కేవలం ప్రభుత్వమే భూములు సేకరించి పార్కులను అభివృద్ధి చేసే సంప్రదాయ పద్ధతికి స్వస్తి పలికి ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందుకోసం ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పాలసీని అమల్లోకి తెచ్చి 10 నుంచి వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో వీటిని నిర్మించేలా నిబంధనలు సరళతరం చేసింది.భూమి దొరకడం గగనం : ప్రస్తుతం ఏపీఐఐసీ వద్ద కేవలం 40 వేల ఎకరాల భూమి



మాత్రమే అందుబాటులో ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్రల్లో కొంతమేర భూములున్నా, పారిశ్రామికంగా డిమాండ్ ఉన్న కోస్తా జిల్లాల్లో భూమి దొరకడం గగనంగా మారింది. సమస్యను అధిగమించేందుకే ప్రైవేటు భూయజమానులను భాగస్వామ్యులను చేస్తూ కోస్తాంధ్రలో పారిశ్రామిక పార్కులను వేగంగా అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రచించింది.ప్రభుత్వం అనుమతించిన 8 ప్రైవేటు పార్కుల్లో నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో అతిపెద్ద మెగా ప్రాజెక్టులు రాబోతున్నాయి. నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 2వేల 776 ఎకరాల విస్తీర్ణంలో రూ.870 కోట్ల పెట్టుబడితో ఇఫ్కో కిసాన్ సెజ్ ఏర్పాటు కానుంది. విజయనగరం జిల్లాలో 11 వందల 63 ఎకరాల్లో రూ.531 కోట్ల వ్యయంతో జేఎస్?డ ఇండస్ట్రియల్ పార్క్ రూపుదిద్దుకోనుంది.రూ.237 కోట్ల భారీ వ్యయంతో : ఉత్తరాంధ్ర పారిశ్రామిక జోన్‌ను మరింత బలోపేతం చేస్తూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మూడు కీలక పార్కులకు అనుమతులు లభించాయి. విశాఖలో 63 ఎకరాల్లో రూ.237 కోట్ల భారీ వ్యయంతో కె.కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ రంగంలోకి దిగుతుండగా, అనకాపల్లి లో 93 ఎకరాల్లో వరాహ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాంతంలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పనకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ సరికొత్త పారిశ్రామిక విధానంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో 13.7 ఎకరాల్లోనూ, అనకాపల్లి జిల్లాలో 32 ఎకరాల విస్తీర్ణంలోనూ రెండు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఈ పార్కులలో ప్లగ్ అండ్ కల్పించనున్నారు.కోస్తాలోని కృష్ణా, పల్నాడు జిల్లాల్లోనూ నూతన పారిశ్రామిక హబ్‌లు అందుబాటులోకి రానున్నాయి. కృష్ణా జిల్లాలో 27 ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్ల వ్యయంతో శ్రీ వేద ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు కాబోతోంది. పల్నాడు జిల్లాలో 27.8 ఎకరాల్లో అర్ఘధాతు గ్రీన్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' పేరిట పర్యావరణ అనుకూల గ్రీన్ టెక్నాలజీ పార్కు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడుల ఒప్పందాలకు అనుగుణంగా భవిష్యత్తులో కనీసం 3.5 లక్షల ఎకరాల భూమి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో కేవలం రాయలసీమలో అనుమతించిన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల కోసమే 2.5 లక్షల ఎకరాల ప్రభుత్వ, డీకేటీ భూములను సేకరిస్తున్నారు. మిగిలిన పెట్టుబడుల కోసం మరో లక్ష ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసేలా పరిశ్రమల శాఖ వేగంగా అడుగులు వేస్తోంది.

# ఉడాన్ పథకం మరో పదేళ్లు పొడిగిస్తున్నాం:

**ఢిల్లీ, జులై 14 :** ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భారత్‌ను ప్రపంచ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. (మంగళవారం) ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ మాట్లాడారు.బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతాం. .బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతామని రామ్మోహన్ పేర్కొన్నారు. తన హయాంలోనే మామునూరు ఎయిర్‌పోర్ట్




నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను వేగవంతం చేయాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. బౌండరీ వాల్, రన్‌వే టెండర్లు సిద్ధం చేశామని వెల్లడించారు. 3 నుంచి 4 వారాల్లో టెర్మినల్ భవనం టెండర్లు పిలుస్తామని వివరించారు. కాకతీయ కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా టెర్మినల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలి..రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల భూమిని రికార్డు సమయంలో అప్పగించిందని రామ్మోహన్ తెలిపారు. వరంగల్ ప్రాజెక్టులో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ – సివిలియన్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని వెల్లడించారు. ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వేగంగా భూమి ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరిగిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# రాజకీయాల కోసమే విశాఖలో వైఎస్ జగన్ పర్యటన

**విశాఖపట్నం, జులై 14:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. విశాఖ పర్యటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు స్పందించారు. (మంగళవారం) మీడియా తో మాట్లాడుతూ. ఇప్పటికైనా గొడ్డలి పార్టీ అధ్యక్షుడు శవ రాజకీయాలు మాను కోవాలని హితవుపలికారు. నేడు జగన్ రెడ్డి. విశాఖపట్నానికి ఎందుకు వస్తున్నారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక్క మత్స్యకారుడికి కూడా న్యాయం చేయలేదని విమర్శించారు. వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. అసలు మత్స్యకారులకు జగన్ రెడ్డి ఏం చేశారో సమాధానం చెప్పాలని పల్లా అన్నారు. మత్స్యకార నిధులను కూడా జగన్ డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఇప్పుడు



మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాద ఘటన గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రాజకీయాలు చేయడం కోసమే విశాఖకు వస్తున్నారని పల్లా శ్రీనివాస రావు వ్యాఖ్యానించారు.

# రాయలసీమను జగన్ ముంచేశారు

**నెల్లూరు జిల్లా, జులై 14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం సీనియర్ నేత, మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమను జగన్ ముంచేశారని ధ్వజమెత్తారు. రాయలసీమకు ఏం చేశారో వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఆత్మ పరిశీలన సమావేశం పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు. ఈరోజు (మంగళవారం) నెల్లూరు వేదికగా సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ రాజకీయ నిరుద్యోగుల కోసం



అర్థం లేని సమావేశాలు పెట్టుకుం టున్నారని ఎద్దేవా చేశారు.నిద్రలేచిన దగ్గర నుంచి గన్ కల్చర్‌తో రాయలసీమ – ఉత్తరా ంధ్ర – కోస్తా ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలను జగన్ అండ్ కో మానుకోవాలని సోమిరెడ్డి హితవు పలికారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లోని ఆయా ప్రాజెక్టుల పేర్లు ఎత్తే అర్హత కూడా వైసీపీ నేతలకు లేదని ఆగ్రహించారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు ప్రాజెక్టులకు ఖర్చు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.12వేల కోట్లపై చిలుకు రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లోని ప్రాజెక్టులకు ఖర్చు చేసిందని వెల్లడించారు. మరో రూ.10వేల కోట్ల కేటాయింపులు చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ప్రవేశపెట్టిన ఏపీ బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేసి 40శాతం కూడా నిధులు ఖర్చు పెట్టకుండా వ్యవసాయ, ఆర్ అండ్ బీతో జలవనరుల శాఖలను మూసేశారని దుయ్యబట్టారు.

# ఏపీలో 'సర్' ప్రక్రియ ముమ్మరం.. 99.66 శాతం డిజిటలైజేషన్ పూర్తి

**అమరావతి, జులై 14:** రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. (జులై 14) ఉదయం 10 గంటల సమయానికి రాష్ట్రంలో 99.66 శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలోని మొత్తం 4.16 కోట్ల(4,16,27,694) మంది ఓటర్లలో ఇప్పటి వరకు 4.14 కోట్ల(4,14,86,830) మంది ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. గడిచిన ఒక్క రోజులోనే రాష్ట్రవ్యాప్తంగా 12.29 లక్షల(12,29,224) ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయ్యింది.100శాతం పూర్తైన జిల్లాలు ఇవేఏలూరు, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పోలవరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 100 శాతం ప్రక్రియ పూర్తయింది. అలాగే శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, మార్కాపురం, అనకాపల్లి, విజయనగరం,



నంద్యాల, ప్రకాశం జిల్లాలోనూ 100 శాతానికి ప్రక్రియ చేరింది. దీంతో మొత్తం 13 జిల్లాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది.చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు ఇవే.కొన్ని జిల్లాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 98.21 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తైంది. అక్కడ ఇంకా 35,383 ఫారాల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో 98.50 శాతం పూర్తి కాగా 25,805 ఫారాలు, వైఎస్ఆర్ జిల్లాలో 99.10 శాతం పూర్తి కాగా 17,067 ఫారాలు ఇంకా డిజిటలైజేషన్ చేయాల్సి ఉంది. అలాగే ఎన్టీఆర్ జిల్లాలో 756, వైఎస్ఆర్ జిల్లాలో 618 పోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.గడువపోలింగ్ కేంద్రాల్లో ఈ ప్రక్రియ ఇంకా ు పెంపు కోరుతూ లేఖ.ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు మరో 10 రోజుల గడువు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(జజూా) లేఖ రాసినట్లు సమాచారం. గడువు పొడిగింపుపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఇప్పటివరకు అధికారిక నిర్ణయం వెలువడలేదు. దీంతో గడువు తేదీ పెంపుపై సందిగ్ధత కొనసాగుతోంది.

# మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు


**అమరావతి:** విశాఖలో పర్యటించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్ అయ్యారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్న మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి అనేక మంది మత్స్యకారులు చనిపోయారని, విపత్తుల కారణంగా మొత్తం 270 మంది మృతిచెందారని పేర్కొన్నారు. అయితే, జగనే వారిని చంపేశారని అంత అవివేకంగా తాము మాట్లాడమని అన్నారు. నాడు మృతిచెందిన 270 మందిలో ఏ ఒక్క కుటుంబాన్ని ఇప్పటివరకు ఎందుకు పరామర్శించలేదని జగన్‌ను మంత్రి అచ్చెన్న ప్రశ్నించారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..'గొడ్డలి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నేడు విశాఖ పర్యటనకు వెళ్లారు.



మీ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టాడు. వైద్యం చేయించకపోవడంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ఆ వ్యక్తిని పలకరించడానికి వెళతావేమో అనుకున్నా. గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల విశాఖలో ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. అలాంటి విపత్తుల సమయంలో వెంటనే స్పందించి వారి ప్రాణాలు కాపాడే చరిత్ర సీఎం చంద్రబాబు నాయుడిది. ప్రభుత్వం వెంటనే స్పందించినా సాంకేతిక కారణాల వల్ల మత్స్యకారుల బోటు ఎక్కడ మునిగిపోయిందో తెలియక కాపాడలేకపోయాం.ఈ నెల 4వ తేదీన ఉదయం 10:30 గంటలకు బోటు గల్లంతైనట్లు మాకు సమాచారం అందింది. ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేశాం. విపత్తు వచ్చినప్పుడు ట్రాన్స్‌పాండర్‌ను నొక్కితే సమాచారం తెలుస్తుంది. ట్రాన్స్‌పాండర్‌ను నొక్కిన వెంటనే వారు ఏ ప్రాంతానికి వెళ్లారో తెలుసుకుని, 11:30 గంటలకు కోస్ట్ గార్డ్, నేవీకి సమాచారం ఇచ్చి ఆపరేషన్ ప్రారంభించాం. నేడు కిలోమీటర్లకు, నాటికల్ మైళ్లకు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారు. 11 నాటికల్ మైళ్ల దూరంలో సంఘటన జరిగింది. వెంటనే మంత్రి కొండపల్లి శ్రీనివాన్, ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి బాధిత కుటుంబసభ్యుల వద్దకు, పోర్టు వద్దకు పంపాం. 30 ఏళ్లుగా ఏ సంఘటన జరిగినా వెంటనే అక్కడ ఉండే వ్యక్తి అచ్చెన్నాయుడు. నీ పాలనలో 270 మంది చనిపోతే కనీసం పరిహారం ఇవ్వలేదు.వైసీపీ అధికారం కోల్పోయాక ఎన్డీఏ ప్రభుత్వం ఆ పరిహారం ఇచ్చింది. మీకు తల్లి లేదు, చెల్లి లేదు, బాబాయి లేరు.. అందర్నీ చంపేస్తావు. చిన్నా, పెద్దా తేడా లేకుండా మీ మంత్రి (సీదిరి అప్పలరాజు) నాడు మాట్లాడారు. మీ మాజీ మంత్రి కుమారుడు ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతోనే దానయ్య చనిపోయారు. వెంటనే ఆస్పత్రిలో చేర్చి ఉంటే దానయ్య బతికేవారు. మేము మాత్రం గల్లంతైన ఏడుగురిలో ఓ మత్స్యకారుడిని సురక్షితంగా కాపాడాం. ఆస్పత్రికి తరలించి మంచి చికిత్స అందించాం. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను నమ్మేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరు' అని మంత్రి అచ్చెన్న చెప్పుకొచ్చారు.

# జూన్ 30న ఉద్యోగి పదవీ విరమణ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఆర్కైవ్స్ రిటైర్డ్ డైరెక్టర్ వి రంగరాజ్ ఉద్యోగానికి సంబంధించి ఆసక్తికర పరిణామం జరిగింది. వి రంగరాజ్ జూన్ 30న పదవీ విరమణ చేయగా.. ఆయన్ను మళ్లీ తిరిగి విధుల్లోకి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వి రంగరాజ్‌కు 60 ఏళ్లు నిండటంతో నిబంధనల ప్రకారం గత నెల 30న పదవీ విరమణ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల రెగ్యులర్ ఉద్యోగుల (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 లోని షెడ్యూల్ 9, 10 పరిధిలోకి వస్తారు) పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వు లు 2022 జనవరి 1 నుంచి వర్తిస్తాయని తెలిపింది.ఏపీ ఆర్కైవ్స్ విభాగం కూడా ఈ పదో షెడ్యూల్ పరిధిలోకి వస్తుంది.. ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కొత్త నిబంధనలు అమల్లోకి




వచ్చాయి. రంగరాజ్ ఈ నెల 2న ఈ నిబంధనల ప్రకారం తనకు 62 ఏళ్ల వరకు సర్వీసు పొడిగింపు వర్తిస్తుందని ప్రభుత్వానికి జాయినింగ్ రిపోర్టు సమర్పించారు. వెంటనే ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి ఆయన్ను తిరిగి విధుల్లోకి చేర్చుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం మీద రంగరాజ్ మరో రెండేళ్ల పాటూ తన ఉద్యోగంలో కొనసాగనున్నారు. రంగరాజ్‌లాగే మరికొందరు కూడా తిరిగి వారి

Printed **SIRIGIRI VARADARAJU,** and published by **SIRIGIRI VARADARAJU,** On behalf of **SIRIGIRI VARADARAJU**,and printed at Kranthi publications, D.NO.2-504/1 **Aditya Nagar** colony Arasavilli Srikakulam dist, **ANDHRA PRADESH STATE** 532 401 **Published at** Kranthi publications D.NO.2-504/1 Srikakulam dist, ANDHRAPRADESH STATE 532 401. Editer : **SIRIGIRI VARADARAJU** Email: navatharamraju @gmail.com **CELL : 9959007255, 8340844777**